


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 27-09-2026 | సంపుటి - 31 | సంచిక - 125 | రూ : 4 | పేజీలు: 8

పర్యాటకరంగ అభివృద్ధికి పెద్దపీట



- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రామోజీ ఫిల్మ్‌సిటీ సహా పలు సంస్థలకు అవార్డులు

మాదాపూర్ : తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భట్టి మాట్లాడుతూ.. పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఎకో టూరిజం, టెంపుల్, విలేజ్, హెల్త్ టూరిజం వంటి అనేక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీల సీఈవోలు తమ కుటుంబాలతో కలిసి ఒకటి, రెండు రోజులు పర్యాటక ప్రాంతాల్లో గడిపేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు టూరిజం కూపన్లు అందించి వారాంతాల్లో ప్రకృతి ప్రాంతాలను సందర్శించేలా ప్రోత్సహించాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులు సైతం తమ కుటుంబాలతో పర్యాటక ప్రాంతాలను సందర్శించి ప్రచారం కల్పించాలని సూచించారు. **తరువాయి 2లో**

మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

ఆయన గౌరవార్థం దిల్లీలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి

- ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- మన్మోహన్ విలువలకు నిలువెత్తు చిరునామా.. జస్టిస్ ఎన్.వి.రమణ




హైదరాబాద్: 'సరళీకరణ.. ప్రపంచీకరణ.. ప్రైవేటీకరణ పేరుతో అద్భుత సంస్కరణలను అమలు చేసి భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా నిలబెట్టిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి. ఆయన ప్రవేశపెట్టిన చట్టాల ద్వారా దేశవ్యాప్తంగా సమకూరిన అభివృద్ధి ఫలాల తీరును తెలిపే ఒక విజ్ఞాన కేంద్రాన్ని.. మన్మోహన్ గౌరవార్థం దిల్లీలో ఏర్పాటు చేయాలి' అని **తరువాయి 2లో**

రూ.300 దర్శనం టికెట్లు

వదంతులు నమ్మకండి!

- భారీ డిమాండ్ వల్లే రూ.300 టికెట్ల బుకింగ్‌లో పోటీ అన్న టీటీడీ
- ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ పటిష్ఠంగా పనిచేస్తోందని వెల్లడి
- అందుబాటులో ఉన్న కోటా కన్నా 9 రెట్లు అధికంగా టికెట్లకు డిమాండ్ అని వివరణ
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని



భక్తులకు విజ్ఞప్తి

శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల ఆన్‌లైన్ బుకింగ్‌పై భక్తుల నుంచి వస్తున్న సందేహాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ సాంకేతికంగా అత్యంత పటిష్ఠంగా ఉందని, అయితే అందుబాటులో ఉన్న టికెట్ల కోటాకు మించి దాదాపు 9 రెట్లు అధికంగా **తరువాయి 2లో**



భారత పర్యాటకం జోరు..

రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం

- భారత పర్యాటక రంగంలో భారీ వృద్ధి నమోదు
- 2025లో 428 కోట్లకు చేరిన దేశీయ పర్యాటకుల సంఖ్య
- విదేశీ పర్యాటకుల రాకతో రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం
- ఈ-వీసా, ఏఐ టెక్నాలజీతో డిజిటల్ టూరిజంకు పెద్దపీట
- దేశ జీడీపీలో 5.22% వాటాతో 8.46 కోట్ల ఉద్యోగాల కల్పన

భారత పర్యాటక రంగం గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక చోదకశక్తిగా **తరువాయి 2లో**

టూటా చెప్పేసిన 'నైరుతి'..

చివరి రోజుల్లో కాస్త ఊరట

- తెలంగాణలో 15 శాతం లోటుతో ముగిసిన నైరుతి
- చివరి నాలుగు రోజుల వర్షాలతో భారీగా తగ్గిన లోటు
- శనివారం నుంచి రాష్ట్రంలో పెరగనున్న ఉక్కపోత
- భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న గోదావరి వరద
- భారీ వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం **2లో**





నకిలీ ఆధార్‌లకు

స్వదేశీ టెక్నాలజీతో చెక్

- నకిలీ ఆధార్ కార్డుల గుర్తింపునకు 'భారత్ ఏబీఐఎస్' అనే కొత్త వ్యవస్థ
- యూఐడీఏఐ పరిశోధకుల ఆధ్వర్యంలో దేశీయంగా అభివృద్ధి
- పరీక్షల్లో నిర్దేశిత లక్ష్యాలను మించి అత్యుత్తమ ఫలితాలు
- భారత పూర్తి డేటాబేస్‌పై ఇంకా విస్తృత పరీక్షలు జరగాల్సి ఉందన్న నిపుణులు


దేశంలో ఆధార్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా భారత పరిశోధకులు కీలక **తరువాయి 2లో**

విడుదలైన టెట్ ఫలితాలు

70.07% మంది అర్హత

- టీజీటెట్ ఇన్-సర్వీస్-2026 ఫలితాలు విడుదల
- 22,477 మందిలో 15,749 మంది అర్హత
- పేపర్-1లో 68.76 శాతం మంది పాస్
- గణితం, సైన్స్‌లో 73.60 శాతం ఉత్తీర్ణత
- సోషల్ స్టడీస్‌లో 67 శాతం మంది అర్హత

2లో



భద్రతా మండలి శాశ్వత సభ్యత్వం

భారత్‌కు గ్లోబల్ మద్దతు

- భద్రతా మండలి శాశ్వత సభ్యత్వం కోసం భారత్ ప్రయత్నాలకు పెరుగుతున్న మద్దతు
- భారత్‌కు పోర్చుగల్, మారిషస్ దేశాల నుంచి బహిరంగంగా మద్దతు ప్రకటన
- భారత్‌తో కూడిన జీ4 కూటమికి మద్దతు పలికిన మార్షల్ ఐలాండ్స్
- ఆఫ్రికాకు శాశ్వత ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆ దేశాల నుంచి బలమైన డిమాండ్
- సంస్కరణలపై ఏకాభిప్రాయం ఉన్నా వీటో అధికారంపై భిన్నాభిప్రాయాలు



2లో

మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

హైదరాబా: 'సరళీకరణ.. ప్రపంచీకరణ.. ప్రైవేటీకరణ పేరుతో అద్భుత సంస్కరణలను అమలు చేసి భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా నిలబెట్టిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి. ఆయన ప్రవేశపెట్టిన చట్టాల ద్వారా దేశవ్యాప్తంగా సమకూరిన అభివృద్ధి ఫలాల తీరును తెలిపే ఒక విజ్ఞాన కేంద్రాన్ని.. మన్మోహన్ గౌరవార్థం దిల్లీలో ఏర్పాటు చేయాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనను తమ పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల అనుమతితో లోక్‌సభ, రాజ్యసభలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విప్రో కూడలిలో ఏర్పాటు చేసిన 14 అడుగుల మన్మోహన్‌సింగ్ విగ్రహాన్ని శనివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. మన్మోహన్ 94వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన అమలు చేసిన సంస్కరణల వల్లే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మైక్రోసాఫ్ట్, విప్రో సహా పలు బహుళజాతి సంస్థలు తమ కార్యాలయాలను ప్రారంభించాయని, అమెరికన్ కాన్సులేట్ ఇక్కడి నుంచే కార్యకలాపాలను నిర్వహిస్తోందని తెలిపారు. జెన్‌జీ, జెన్‌అల్ఫా, జెన్‌బీటా తరాలు ఆయన చరిత్ర తెలుసుకోవాలన్న లక్ష్యంతో ఆయనకు నివాళిగా రాష్ట్రానికి ఆర్థికంగా గుండె లాంటి ఈ ప్రాంతంలో విగ్రహ ఆవిష్కరణతో పాటు స్మారక ఉద్యానం ఏర్పాటు చేశామన్నారు.

సమాచార హక్కు.. ఉపాధి హామీ..

మన్మోహన్ హయాంలో ప్రవేశపెట్టిన సమాచార హక్కు, విద్యా హక్కు, ఉపాధి హామీ పథకాలు సంచలనాలు సృష్టించాయి. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి లభించింది. గిరిపుత్రులకు ఎంతో మేలు జరిగింది. 2013లో ప్రవేశపెట్టిన భూసేకరణ, పునరావాస చట్టం చరిత్రలో నిలిచిపోయింది. ఈ చట్టం రాకముందు ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయే వారికి మాత్రమే ప్రభుత్వం పరిహారం ఇచ్చేది. చట్టం వచ్చాక ముంపు గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ పరిహారం, పునరావసం లభించింది. విపక్షాలతో సైతం గొప్ప రాజనీతిజ్ఞుడిగా ప్రశంసలు అందుకున్న డాక్టర్ మన్మోహన్‌ను గౌరవించుకోవడం మన బాధ్యత. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆయన సేవలను గుర్తించాలి'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సమస్యలు పరిష్కరించడంలో కొత్త పద్ధతులు అమలు చేశారని ప్రముఖ ఆర్థిక వేత్త మోహన్ గురుస్వామి అన్నారు. ప్రపంచం కీర్తించిన ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, గాంధీ, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ కమిషనర్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకరంగ అభివృద్ధికి పెద్దపీట

మాదాపూర్ : తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భట్టి మాట్లాడుతూ.. పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఎకో టూరిజం, టెంపుల్, విలేజ్, హెల్త్ టూరిజం వంటి అనేక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీల సీఈవోలు తమ కుటుంబాలతో కలిసి ఒకటి, రెండు రోజులు పర్యాటక ప్రాంతాల్లో గడిపేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు టూరిజం కూపన్లు అందించి వారాంతాల్లో ప్రకృతి ప్రాంతాలను సందర్శించేలా ప్రోత్సహించాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులు సైతం తమ కుటుంబాలతో పర్యాటక ప్రాంతాలను సందర్శించి ప్రచారం కల్పించాలని సూచించారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణను దేశంలోనే అత్యంత ప్రాధాన్యం కలిగిన పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టడం, 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. టూరిజం పాలసీ అమల్లోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రాష్ట్రానికి రూ.22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయన్నారు. అంతకు ముందు తెలంగాణ పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యాన్ని తెలియజేసే పుస్తకాన్ని మంత్రులు విడుదల చేశారు. పర్యాటక, ఆతిథ్య రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సంస్థలకు టూరిజం ఎక్స్‌లెన్స్ అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా 'బెస్ట్ సివిక్ మేనేజ్‌మెంట్ ఆఫ్ టూరిజం డెస్టినేషన్' అవార్డు రామోజీ ఫిల్మ్ సిటీకి దక్కింది. ఈ అవార్డును మంత్రి జూపల్లి చేతుల మీదుగా రామోజీ ఫిల్మ్‌సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎ.వి.రావు అందుకున్నారు. భద్రాచలంలోని భద్రగిరి మార్ట్‌కు 'బెస్ట్ ఇన్నోవేటివ్ టూరిజం ప్రాజెక్ట్' అవార్డును ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఐటీడీఏ పీఓ రాహుల్ అందుకున్నారు.

భద్రతా మండలి శాశ్వత సభ్యత్వం.. భారత్‌కు గ్లోబల్ మద్దతు

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (UNSC) శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయ వేదికపై మద్దతు పెరుగుతోంది. న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న 81వ సర్వసభ్య సభ (UNGA) సమావేశాల్లో పలు దేశాలు భారత్ వాదనకు అండగా నిలిచాయి. పోర్చుగల్, మారిషస్ దేశాలు నేరుగా భారత్‌కు మద్దతు ప్రకటించగా, మార్షల్ ఐలాండ్స్ జీ4 కూటమికి జై కొట్టింది. భద్రతా మండలిని ప్రస్తుత రాజకీయ వాస్తవాలకు అనుగుణంగా విస్తరించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. సమావేశాల సందర్భంగా పోర్చుగల్ ప్రధాని లూయిస్ మోంటెనెగ్రో మాట్లాడుతూ, భద్రతా మండలిలో ప్రాతినిధ్యం పెరగాలని, ఆఫ్రికా, బ్రెజిల్, భారత్‌లకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మారిషస్ విదేశాంగ మంత్రి ధనంజయ్ రామ్‌ఫుల్ అత్యంత స్పష్టమైన మద్దతును ప్రకటించారు. "ప్రపంచ వ్యవహారాల్లో భారత్ పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్రకు అనుగుణంగా, శాశ్వత సభ్యత్వం కోసం ఆ దేశ అభ్యర్థిత్వాన్ని మేం సమర్థిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. జీ4, ఎల్69 గ్రూపుల వాదనలకు కూడా తమ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. భారత్, బ్రెజిల్, జర్మనీ, జపాన్‌లతో కూడిన జీ4 కూటమికి కూడా మద్దతు లభించింది. మార్షల్ ఐలాండ్స్ అధ్యక్షురాలు హిల్డా హీన్ మాట్లాడుతూ, "భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం జపాన్, దాని జీ4 భాగస్వాములకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని ప్రకటించారు. దీని ద్వారా ఆమె పరోక్షంగా భారత్‌కు మద్దతు పలికినట్టయింది. ఈ సమావేశాల్లో ఆఫ్రికా దేశాల నుంచి సంస్కరణల కోసం అత్యంత బలమైన గళం వినిపించింది. సియెర్రా లియోన్ అధ్యక్షుడు జూలియస్ మాదా బయో మాట్లాడుతూ, "భద్రతా మండలి ఇప్పటికీ 1945 నాటి ప్రపంచాన్ని ప్రతిబింబిస్తోంది. 160 కోట్లకు పైగా జనాభా ఉన్న ఆఫ్రికాకు ఇప్పటికీ శాశ్వత స్థానం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహామా మాట్లాడుతూ, "భద్రతా మండలి సంస్కరణ అనేది ఆఫ్రికాకు చేసే మేలు కాదు.. ఐరాస విశ్వసనీయత, మనుగడకు ఇది అత్యవసరం" అని అన్నారు. అయితే, భద్రతా మండలి సంస్కరణలు జరగాలన్న దానిపై విస్తృత ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ, ఏ దేశాలకు అవకాశం ఇవ్వాలి, ప్రాంతీయ కేటాయింపులు, ముఖ్యంగా వీటో అధికారంపై భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నాయి. చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, అమెరికా శాశ్వత సభ్యులుగా ఉన్న ఈ మండలి కూర్పును మార్చాలంటే, సర్వసభ్య సభలో మూడింట రెండొంతుల సభ్యుల ఆమోదంతో పాటు, ఐదు శాశ్వత సభ్య దేశాలు కూడా

రూ.300 దర్శనం టికెట్లు.. వదంతులు నమ్మకండి!

శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల ఆన్‌లైన్ బుకింగ్‌పై భక్తుల నుంచి వస్తున్న సందేహాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ సాంకేతికంగా అత్యంత పటిష్ఠంగా ఉందని, అయితే అందుబాటులో ఉన్న టికెట్ల కోటాకు మించి దాదాపు 9 రెట్లు అధికంగా డిమాండ్ ఉండటమే సమస్యకు ప్రధాన కారణమని స్పష్టం చేసింది. క్షణాల్లో టికెట్లు అయిపోవడాన్ని వ్యవస్థ వైఫల్యంగా భావించవద్దని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

గణాంకాలతో వాస్తవ పరిస్థితి వెల్లడి

టికెట్ల విడుదల సమయంలో వాస్తవంగా ఏం జరుగుతుందో టీటీడీ గణాంకాలతో సహా వివరించింది. దర్శన టికెట్ల బుకింగ్ కోసం ఒకేసారి సుమారు 6 లక్షల మంది యూజర్లు వెబ్‌సైట్‌లోకి వస్తున్నారని తెలిపింది. ఒక్కో యూజర్ సగటున తమ కుటుంబ సభ్యుల కోసం నాలుగు టికెట్లకు ప్రయత్నించినా, మొత్తం డిమాండ్ సుమారు 24 లక్షల టికెట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. అయితే, టీటీడీ విడుదల చేసే కోటా కేవలం 2.69 లక్షల టికెట్లు మాత్రమే. అంటే, అందుబాటులో ఉన్న ప్రతి టికెట్‌కు సగటున 9 మంది పోటీ పడుతున్నారని, ఈ తీవ్రమైన పోటీ కారణంగానే చాలా మందికి టికెట్లు లభించడం లేదని పేర్కొంది.

వర్చువల్ క్యూ భద్రతకే, అడ్డంకి కాదు

బుకింగ్ సమయంలో భక్తులను కొంతసేపు నిరీక్షించేలా చేసే 'వర్చువల్ క్యూ' విధానంపై కూడా టీటీడీ స్పష్టత ఇచ్చింది. ఇది టికెట్లను నిరాకరించడానికి కాదని, ఒకేసారి లక్షలాది అభ్యర్థనలు వచ్చి సర్వర్లపై భారం పడకుండా, మొత్తం వ్యవస్థ స్థిరత్వాన్ని కాపాడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక విధానమని తెలిపింది. గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్, ఆటో స్కేలింగ్, లోడ్ బ్యాలెన్సింగ్ వంటి ఆధునిక టెక్నాలజీతో ఆన్‌లైన్ వ్యవస్థను నిర్వహిస్తున్నామని, ప్రత్యేక టెక్నికల్ వార్‌రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించింది. అదేవిధంగా, పేమెంట్ విఫలమవడం పూర్తిగా టీటీడీ పరిధిలోని అంశం కాదని, ఇది పేమెంట్ గేట్‌వేలు, బ్యాంకులు, యూపీఐ నెట్‌వర్క్‌ల పనితీరుపై కూడా ఆధారపడి ఉంటుందని గుర్తుచేసింది. టికెట్లు అందుబాటులో లేకపోవడం వల్ల వచ్చే 'స్లాట్ అన్‌అవైలబుల్' సందేశాన్ని సాంకేతిక లోపంగా పరిగణించరాదని కోరింది. శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వంటి ఇతర ఆలయాల బుకింగ్ ప్రక్రియ ఇదే వ్యవస్థ ద్వారా సజావుగా సాగుతోందని, అక్కడ డిమాండ్ తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని ఉదహరించింది. భక్తుల ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకుని, యాంటీబాట్ మెకానిజమ్స్, సెక్యూరిటీ, పేమెంట్ ప్రక్రియలను నిరంతరం మెరుగుపరుస్తున్నామని టీటీడీ హామీ ఇచ్చింది. భారీ డిమాండ్ ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికీ టికెట్ లభించడం సాధ్యం కాదని, ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవాలని కోరింది. టీటీడీపై సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని, భక్తులకు పారదర్శకమైన, సురక్షితమైన సేవలు అందించేందుకు కట్టుబడి

నకిలీ ఆధార్‌లకు స్వదేశీ టెక్నాలజీతో చెక్

దేశంలో ఆధార్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా భారత పరిశోధకులు కీలక ముందడుగు వేశారు. నకిలీ ఆధార్ కార్డులను అత్యంత కచ్చితత్వంతో గుర్తించేందుకు 'భారత్ ఏబీఐఎస్' అనే సరికొత్త ఓపెన్ సోర్స్ బయోమెట్రిక్ వ్యవస్థను అభివృద్ధి చేశారు. యూఐడీఏఐతో సంబంధం ఉన్న పరిశోధకులు, ఐఐఐటీ హైదరాబాద్, మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నిపుణుల బృందం సంయుక్తంగా ఈ టెక్నాలజీని రూపొందించింది. ఇది దేశవ్యాప్తంగా ఆధార్ డేటాబేస్‌లో డూప్లికేట్ ఎంట్రీలను ఏరివేయడంలో కీలకంగా మారనుంది. 'భారత్ ఏబీఐఎస్' అనేది వేలిముద్రలు, కనుపాప (ఐరిస్), ముఖ కవళికలను కలిపి బయోమెట్రిక్స్‌ను విశ్లేషించే ఒక మల్టీమోడల్ వ్యవస్థ. ఈ మూడు డేటాలను కలిపి ప్రతి వ్యక్తికి కేవలం 13.5 KB పరిమాణంలో ఒక టెంప్లేట్‌ను ఇది సృష్టిస్తుంది. దేశంలోని మొత్తం 155 కోట్ల ఆధార్ ఎంట్రీల నుంచి నమూనాగా సేకరించిన 22 కోట్ల డీఐడెంటిఫైడ్ రికార్డులపై ఈ వ్యవస్థను పరీక్షించారు. ముఖ్యంగా 2 కోట్ల రికార్డుల సబ్‌సెట్‌పై జరిపిన పరీక్షల్లో ఇది అద్భుతమైన ఫలితాలను కనబరిచింది. తప్పుడు గుర్తింపుల రేటు (ఎఫ్‌పీఐఆర్) కేవలం 0.1 శాతంగా, అసలైన వాటిని గుర్తించడంలో వైఫల్యం రేటు (ఎఫ్ఎన్ఐఆర్) 0.05 శాతంగా నమోదైంది. ఈ ఫలితాలు యూఐడీఏఐ నిర్దేశించిన 0.5% ఎఫ్‌పీఐఆర్, 0.1% ఎఫ్ఎన్ఐఆర్ లక్ష్యాల కన్నా చాలా మెరుగ్గా ఉండటం గమనార్హం. ఎఫ్‌పీఐఆర్, ఈ వ్యవస్థ రూపకల్పనలో ఓపెన్ సోర్స్ భాగాలను వినియోగించడం వల్ల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. డేటా ప్రాసెసింగ్, నాణ్యత అంచనా, ఫేక్ బయోమెట్రిక్స్‌ను గుర్తించడం వంటి పనుల కోసం ఓపెన్ సోర్స్ టూల్స్‌నే వాడారు. భారీ డేటాబేస్‌లో శోధన ప్రక్రియ వేగంగా జరిగేందుకు సర్వర్లపై పనిభారాన్ని సమానంగా పంపిణీ చేసే ఒక ప్రత్యేక షెడ్యూలర్‌ను కూడా ఇందులో పొందుపరిచారు. వాణిజ్యపరంగా అందుబాటులో ఉన్న మూడు ప్రముఖ వ్యవస్థలతో పోల్చినప్పుడు 'భారత్ ఏబీఐఎస్' వాటికి సమానమైన లేదా అంతకంటే మెరుగైన కచ్చితత్వాన్ని చూపించింది. 8 ఎన్విడియా H100 జీపీయూలు, 2 టీబీ ర్యామ్‌తో కూడిన ఒక్క సర్వర్‌పై 4 కోట్ల రికార్డుల గ్యాలరీలో సెకనుకు 100 శోధనలు చేయగల సామర్థ్యం దీనికి ఉంది. దేశంలో డూప్లికేట్ ఆధార్ కార్డులు ఇప్పటికీ ఒక సవాలుగానే ఉన్నాయి. 2022లో ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ దాదాపు 6 లక్షల నకిలీ ఆధార్ కార్డులను గుర్తించి రద్దు చేసినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో 'భారత్ ఏబీఐఎస్' ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోని 'డీప్‌ప్రింట్' ఫింగర్‌ప్రింట్ మోడల్.. వృద్ధులు, చేతివేలిముద్రలు అరిగిపోయిన శ్రామికుల బయోమెట్రిక్ ప్రామాణీకరణ వైఫల్యాలను సగానికి తగ్గించగలదని పరిశోధకులు తెలిపారు. అయితే, ఈ వ్యవస్థ అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ, దేశంలోని పూర్తి ఆధార్ డేటాబేస్‌పై దీనిని ప్రయోగించడానికి ముందు మరిన్ని విస్తృత స్థాయి పరీక్షలు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో 2 కోట్ల లోపు జనాభా ఉన్న దేశాలకు ఇది తక్కువ ఖర్చుతో కూడిన సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడగలదని వారు

భారత పర్యాటకం జోరు.. రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం

భారత పర్యాటక రంగం గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక చోదకశక్తిగా మారుతోంది. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2025 సంవత్సరంలో దేశీయ పర్యాటకుల సంఖ్య ఏకంగా 428.55 కోట్లకు చేరుకోగా, విదేశీ పర్యాటకుల సంఖ్య 2.53 కోట్లకు పెరిగింది. దీని ద్వారా దేశానికి రూ. 2,76,831 కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించింది. 202324 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగం దేశ జీడీపీకి 5.22% వాటాను అందించడంతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా 8.46 కోట్ల మందికి ఉపాధి అవకాశాలను కల్పించిందని ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యాటక రంగం 2024లో గ్లోబల్ జీడీపీలో 10% వాటాను (10.9 ట్రిలియన్ డాలర్లు) కలిగి ఉండటం గమనార్హం. ఈ ఏడాది 'డిజిటల్ ఎజెండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' థీమ్‌తో పర్యాటక దినోత్సవం జరగనుండగా, ఆ దిశగా భారత్ ఇప్పటికే కీలక అడుగులు వేస్తోంది. ఈవీసా, 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' డిజిటల్ ప్లాట్‌ఫామ్, నిధి+ (NIDHI+) వంటి కార్యక్రమాలతో డిజిటల్ టూరిజం వ్యవస్థను బలోపేతం చేస్తోంది. ముఖ్యంగా 2014లో 43 దేశాలతో ప్రారంభమైన ఈవీసా సౌకర్యం ఇప్పుడు 172 దేశాల పౌరులకు అందుబాటులోకి వచ్చింది. దేశంలోని 37 విమానాశ్రయాలు, 38 ఓడరేవులు సహా మొత్తం 88 అంతర్జాతీయ పోర్టుల ద్వారా ప్రవేశానికి అనుమతి ఇస్తున్నారు. ప్రస్తుతం భారత్ జారీ చేస్తున్న మొత్తం వీసాలలో 78% ఈవీసాలే ఉండటం, 95% దరఖాస్తులను 72 గంటల్లోనే ప్రాసెస్ చేస్తుండటంతో విదేశీ పర్యాటకులకు ప్రయాణం సులభతరమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' ప్లాట్‌ఫామ్ ద్వారా పర్యాటకులకు పర్సనల్ అనుభూతిని అందిస్తున్నారు. దీని సహాయంతో రియల్‌టైమ్ వాతావరణ సమాచారం, నగరాల విశేషాలు, ఇతర ప్రయాణ సేవలను వ్యక్తిగతంగా అందించడం సాధ్యమవుతోంది. వీటితో పాటు స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్, క్రూయిజ్ టూరిజం వంటి పథకాల ద్వారా కొత్త పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ స్థానికులకు జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నారు. దేశంలో పర్యాటక రంగం ఆర్థిక ప్రభావాన్ని 'టూరిజం శాటిలైట్ అకౌంట్'

విడుదలైన టెట్ ఫలితాలు.. 70.07% మంది అర్హత

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీజీటెట్ ఇన్‌సర్వీస్ టీచర్స్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ ఛైర్‌పర్సన్ శనివారం ఫలితాలను విడుదల చేశారు. జులై 21న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించారు. మూడు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 15,749 మంది అర్హత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 70.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పేపర్ 1లో 4,942 మంది పరీక్షకు హాజరుకాగా.. 3,398 మంది (68.76%) అర్హత సాధించారు. పేపర్ 2 గణితం, సైన్స్ విభాగంలో 9,131 మంది పరీక్ష రాశారు. వీరిలో 6,720 మంది (73.60%) ఉత్తీర్ణులయ్యారు. పేపర్ 2 సోషల్ స్టడీస్‌లో 8,404 మంది పరీక్షకు హాజరుకాగా.. 5,631 మంది (67%) అర్హత సాధించారు. అభ్యర్థులు తమ ఫలితాలతో పాటు మార్కుల వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమీపంలోని మీసేవ కేంద్రాల్లోనూ మార్కుల వివరాలను పొందవచ్చని

టాటా చెప్పేసిన 'నైరుతి'.. చివరి రోజుల్లో కాస్త ఊరట

తెలంగాణలో నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు నిరాశే మిగిల్చినా, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం చివరి రోజుల్లో ఆదుకుంది. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన విస్తారమైన వర్షాల కారణంగా వర్షపాతం లోటు గణనీయంగా తగ్గింది. సీజన్ మొత్తం మీద 20 శాతంగా ఉన్న లోటు, ఈ వర్షాలతో 15 శాతానికి పరిమితమైంది. సెప్టెంబర్ 22వ తేదీ వరకు రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అయితే గత నాలుగు రోజుల్లో కురిసిన భారీ వర్షాలతో ఈ నెల లోటు కేవలం 4 శాతానికి పడిపోయింది. ఈ కొద్దిరోజుల్లోనే సగటున 52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావడం విశేషం. ఈ వర్షాలకు ముందు 18 జిల్లాల్లో లోటు వర్షపాతం ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 14కు తగ్గింది. అయితే, ఏ జిల్లాలోనూ అధిక వర్షపాతం నమోదు కాలేదు. మరోవైపు, భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. శుక్రవారం సాయంత్రానికి 20.2 అడుగులకు చేరిన ప్రవాహం, నేడు (శనివారం) నాటికి 30 అడుగులకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భద్రాద్రి జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అప్రమత్తం చేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో వర్షపు నీరు గనుల్లోకి చేరడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. వాయుగుండం ప్రభావం ముగియడంతో శనివారం నుంచి రాష్ట్రంలో ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. రేపటి (ఆదివారం) నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

పర్యాటక కేంద్రంగా పాండవుల గుట్ట

*** అభివృద్ధికి ప్రత్యేక చర్యలు.. రూ.4 కోట్లతో మెట్ల విస్తరణ, స్లాబ్ నిర్మాణం**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): చారిత్రక, ప్రకృతి సౌందర్యానికి నెలవైన పాండవుల గుట్టను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రేగొండ మండలం తిరుమలగిరి శివారులోని పాండవుల గుట్ట వద్ద జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాండవుల గుట్టకు చారిత్రక, పురావస్తు ప్రాధాన్యతతో పాటు అపూర్వమైన ప్రకృతి అందాలు ఉన్నాయని పేర్కొన్నారు. అజంతా, ఎల్లోరా గుహలను తలపించే రాతి నిర్మాణాలు, పురాతన శిలాచిత్రాలు, మహాభారత కాలాన్ని గుర్తుచేసే ఆనవాళ్లు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. బుగులోని జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు అనువుగా రహదారి అభివృద్ధి పనులకు సుమారు రూ.10 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, వాటి చారిత్రక ప్రాధాన్యతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్‌గౌడ్ తదితరులు పాండవుల గుట్ట పరిసరాలను సందర్శించి రాతి నిర్మాణాలు, పురాతన ఆనవాళ్లు, ప్రకృతి అందాలను పరిశీలించారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పర్యాటక శాఖ అధికారులు, కొడవటంచ ఆలయ కమిటీ చైర్మన్ నాయినేని సంపత్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక కుంకుమ అర్చన



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తంగడపల్లి రోడ్డులో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద మహిళలు శుక్రవారం రాత్రి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. గణేశ్ ఉత్సవాల్లో భాగంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదాద్రి అనంతరం గణనాథుని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

- సింగిల్ విండో చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం పలిగొండ రోడ్డులోని రైతు వేదిక వద్ద 1వ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొసనం రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్, వైస్ చైర్మన్ పర్నే శివారెడ్డి, డైరెక్టర్ సుర్కంటి లక్ష్మమ్మయాదిరెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టి, భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సన్మాన కార్యక్రమం నిర్వహించిన కౌన్సిలర్ కోసనం రాకేష్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊదరి నరసింహ, దోనకొండ కృష్ణ, నల్ల గణేష్ యాదవ్, ఉడుత నరసింహ, బోరెం శేఖర్ రెడ్డి, మారుపాకల స్వామి, మట్టపల్లి శ్రీశైలం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని వద్ద అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ భాస్కర్ థియేటర్ వద్ద అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద శుక్రవారం రాత్రి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్, చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్, ఎస్ఐ యాదగిరి, హయత్ నగర్ నీలాద్రి హాస్పటల్ యజమాన్యం పిసాటి జితేందర్ రెడ్డి, పిసాటి ఉపేందర్ రెడ్డిలు హాజరయ్యారు వారి చేతుల మీదుగా అన్న ప్రసాదం కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి హన్ను, ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ బాబా షరీఫ్, మంచి కంటి భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, యూత్ గౌరవ అధ్యక్షులు తొర్పునూరి బాబు గౌడ్, అభ్యుదయ యూత్ అధ్యక్షుడు చెవగోని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మార్గం నరసింహ యాదవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వర్కాల జయరాం గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, వర్కాల కుమార్, ఎస్ కే జానీ బాబు, వర్కాల రవి, సుర్వి అంజయ్య గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, మంచి కంటి ఉపేందర్, తొర్పునూరి జంగయ్య గౌడ్, తొర్పునూరి పెద్ద మల్లేష్ గౌడ్, తొర్పునూరి నరసింహ, వర్కాల వెంకటేష్ గౌడ్, ఉష్కాగుల జంగయ్య గౌడ్, తొర్పునూరి చంద్రయ్య, మొగుదాల రాములు, బాలగోని నరసింహ గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, చెరుకు శీను గౌడ్, కొరిమి శేఖర్, ఉష్కాగుల వెంకటేష్ గౌడ్, ఎర్రసాని శీను, చెరుకు రాము, తొర్పునూరి రవి, చెవగోని రమేష్, చెవగోని మహేష్, ఉష్కాగుల శ్రీశైలం, తొర్పునూరి వెంకటేష్, తొర్పునూరి సాయిరాం, సన్నీ, బాలగోని మనీ, సందగళ్ళ నాగరాజు, ఉష్కాగుల శ్రీశైలం, మొగుదల రాకేష్, చెవగోని గణేష్, శ్రావణ్, ఊదరి మహేష్, మాదగోని ప్రవీణ్, తొర్పునూరి చిన్న సాయి, చెరుకు శివ, చైతన్య, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వి బి జి రామ్ జీ పథకం పనుల పై అవగాహన సదస్సు

- సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో వి బి జి రామ్ జీ పథకం పనులపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వి బి జి రామ్ జీ పథకంలో భాగంగా ఫారం పాండ్, చెరువులో పూడిక తీత, కాలువల పూడిక తీత, పండ్ల తోటల పెంపకం, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, చెట్ల పెంపకం, వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం, నీటి కుంటలలో పూడికతీత వంటి పనులు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో అవసరమైన ఇతర పథకంలో గల పనులు, అన్ని పనుల వివరాలు తెలియజేసి వాటి ఆమోదం కొరకు ప్రత్యేకంగా గ్రామసభ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏపీవో ఈశ్వరయ్య, వార్డు సభ్యులు దోనురు కిరణ్ కుమార్ రెడ్డి, బొమ్మ అమరావతి, ఎఫ్ఏ పారిజాత తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు తప్పనిసరిగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

కుత్బుల్లాపూర్ సీడిపిఓ రేణుక



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: గర్భిణిలు తప్పనిసరిగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సీడిపిఓ రేణుక అన్నారు. పోషణ మాసం సందర్భంగా శనివారం రంగారెడ్డినగర్లోని బ్రైట్కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీఓ ముఖ్య అతిథిగా హాజరై గర్భిణిలకు శ్రీమంతాలు, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రసాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణిలు, చిన్నారులు అంగన్ వాడీ సేవలు ఉపయోగించుకోవాలన్నారు. గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగాఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి, భాగ్యమ్మ, కృష్ణప్రియ, పాఠశాల కరస్పాండెంట్ వినోద్ జాదవ్, స్థానిక నాయకులు జ్యోతి, సుధాకర్, అంగన్ వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించి అభివృద్ధి చేయాలి

*** జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: నల్గొండ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఈ నెల 27న నిర్వహించనున్న "ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని" పురస్కరించుకొని జిల్లా పర్యటకశాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన "హెరిటేజ్ వాక్" ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాగార్జునసాగర్, బుద్ధవనం, పానగల్ ,చెరువు గట్టు, దేవరకొండ కోట వంటి అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వీటన్నిటి గురించి అందరికీ విస్తృతంగా తెలియజేసి వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు . ప్రతి ఒక్కరూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై విస్తృత ప్రచారం కల్పించి అభివృద్ధి చెందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, రఫిక్, మల్లికార్జున్, పీడీలు, పి ఈ టి లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా క్రీడాకారులు, నర్సింగ్ కళాశాలవిద్యార్థులు, పర్యటకాభిమానులు సుమారు 150 అడుగుల జాతీయ జెండాతో "హెరిటేజ్ వాక్ "లో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు.

ఘనంగా పూజలందుకున్న లంబోదరుడు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాధాకృష్ణ కురుమ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి , సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రభాకర్ నందనం దివాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జగద్గిరి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మల్లారెడ్డి కి గొంగడి తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు వల్లూరి యాదగిరి, మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి గండి రాజు యాదవ్, రంగారెడ్డి డివిజన్ అధ్యక్షుడు వేణు ,జగద్గిరిగుట్ట యాదవ్ సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ యాదవ్, రాధాకృష్ణ కురుమ యాదవ్ సంగం అధ్యక్షులు ఆంజనేయులు, తుకారం యాదవ్, పండరి , సంగమేష్ ,బీరప్ప ,పున్నమయ్య, ముత్యాలు, రాజు, శ్రీధర్, బిక్షపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాగయుక్తంగా సాగిన దేశభక్తి స్వరాలు

*** మానుకోటలో జాతీయ బృంద గీతాల సందడి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీఎం ఫంక్షన్ హాల్ లో జాతీయ బృంద గీతాల పోటీలు ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు ఒబిలిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఆరుద్ర వెంకటేశ్వర్లు, వాసవి మాత కార్పొరేషన్ చైర్మన్ ఇమ్మడి కృష్ణమూర్తి, కార్యదర్శి మాలే శ్రవణ్, జీకే దివ్య యాత్ర చైర్మన్ రేణిగుంట్ల గణేష్ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 10 పాఠశాలల నుంచి 120 మంది విద్యార్థులు సంస్కృతం, హిందీ, తెలుగు, జానపద విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నాలుగు పాఠశాలల విద్యార్థులు పూర్తి వందేమాతరం గీతాన్ని ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విభాగంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల ప్రథమ బహుమతి, శ్రీ చైతన్య 2 ద్వితీయ బహుమతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తృతీయ బహుమతి సాధించాయి. హిందీ, సంస్కృత విభాగంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే, తక్షశిల, శ్రీ చైతన్య 1 పాఠశాలలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందాయి. తెలుగు, జానపద విభాగంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే, పాణిని హైస్కూల్, గీతాంజలి పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. జాతీయ గీతాల విభాగంలో జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ కు ప్రత్యేక బహుమతి లభించింది. విజేతలకు ముఖ్య అతిథులు సర్టిఫికెట్లు, షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేందర్, సౌత్ రీజన్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి ప్రకాశ్ లోయ, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాసు, కోశాధికారి రేణుకుంట్ల గణేష్, సభ్యులు విశ్వనాథం, నరేందర్ రెడ్డి, పూనం మాల్వాని, డాక్టర్ నాగరాజు, జానకిరామ్, లలిత, కవిత, పద్మ, భవిరిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భూస్వాముల ఆధిపత్యంపై పోరాడి, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన త్యాగాలను, కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, అధికార ప్రతినిధి ఉలుగొండ నారాయణ దాసు, జిల్లా కార్యదర్శి పిసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కంది పంటలో విత్తనోత్పత్తిలో శిక్షణా కార్యక్రమం



ప్రజా స్ఫూర్తి: బైంసా: ప్రొఫెసర్ జయశంకర్ రావు యూనివర్సిటీ ద్వారా రైతులకు మేలు రకమైనటువంటి విత్తనాలు అందించాలని ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ కంది 1 డబ్ల్యూ ఆర్ జి ఈ 97 అని కందిరకం విత్తనాలను బైంసా మండల్ ఫ్యాక్స్ మిర్జాపూర్ వారి ఆధ్వర్యంలో ఆరు ఎకరాల కంది పంటను సాగు చేయడం జరిగింది. దీని ద్వారా తర్వాత ఆ కంది పంటను సొసైటీ ద్వారా కొనుగోలు చేసి దానిని విత్తన పరిశోధన సంస్థలకు పంపించి తర్వాత సొసైటీ ద్వారా రైతులకు మేలు రకమైనటువంటి విత్తనాలను అందించడమే ఉద్దేశంగా ఈ కంది పంటను సాగు చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు మన నిర్మల్ జిల్లా శాస్త్రవేత్తల ద్వారా ఈ కంది పంటను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాహుల్, ఆకుల దినేష్ ,సొసైటీ చైర్మన్ ఆమెడా దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సీ హెచ్ లాస్మన్న, సెక్రటరీ రాజేందర్, సిబ్బంది సురేష్, రైతు కళ్యాణ్ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ వెంకటరెడ్డి , ఎగ్గాం గ్రామ శివారు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



అందోలు, ప్రజాస్ఫూర్తి :తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం అందోలు మండలంలోని కన్ సాన్ పల్లి గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి రజక సంఘం అధ్యక్షుడు భూమయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాకలి ప్రభు, కిష్టయ్య, సంగయ్య, రవి, దుర్గాప్రసాద్, ఈశ్వర్, జగన్, నవీన్, ఈశ్వర్, ఉదయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పదో వార్డులో నూతన విద్యుత్ దీపాలు



మేడ్చల్, (ప్రజా స్ఫూర్తి): ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్ తెలిపారు. రాత్రి వేళల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వార్డులో మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం

*** జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ వీరవనిత, రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ములకనూర్ లో 2.5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం...

*** ప్రారంభోత్సవంలో కరీంనగర్ టీజీనపీడీసీల్ ఎస్ఈ విజేందర్ రెడ్డి..**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 2.5మెగావాట్ల (ఎండబ్ల్యూ)సోలార్ పవర్ ప్లాంట్ (పి ఎం కె యూ స్ యూఎం)ను శనివారం కరీంనగర్ టీజీనపీడీసీల్ ఎస్ఈ ఎ.విజేందర్ రెడ్డి ములకనూర్ సబ్‌స్టేషన్ గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఈ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సోలార్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం కావడం వల్ల మండల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని తెలిపారు. వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరాను అందించడానికి విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్(డిఈ) ఆపరేషన్ రూరల్ కరీంనగర్ ఎం.తిరుపతి,డీఈ ఎంఆర్‌టీ పి.చంద్రమౌళి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏడిఈ నూస్తులాపూర్ ఎస్. నరేందర్,ఏడీఈ ఎంఆర్‌టీ సుధీర్ కుమార్,చిగురుమామిడి అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ)కె. చంద్రశేఖర్,మాజీఎంపీటీసీ సభ్యుడు సాంబారి కొమురయ్య,సబ్ ఇంజనీర్ ఎస్.దేవయాని,అలాగే సోలార్ ప్లాంట్ యజమానులు చాడ అశోక్ రెడ్డి,చాడ హనుమండ్లు,ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : భూమి, ఆత్మ గౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పో రాటం చిరస్మరణీయమని, ఆమె ఆశ యాలు భావితరాలకు స్ఫూర్తిదాయక మని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీక్ష త కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తర గతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాక లి ఐలమ్మ 131వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రె వెన్యూ) బెన్షాలోం, వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యా దవ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎన్. ఎల్. నరసింహారావు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్య దర్శి కొలిపాక రాములు, జిల్లా పద్మశా లి సంఘం అధ్యక్షుడు వేముల బాల రాజు, కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఎ ద్దూరి బుచ్చయ్య, కుల సంఘాల ప్రతి నిధులు,అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరు లు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విజయదుర్గా మైసమ్మ ఆలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం



మల్కాజిగిరి,ప్రజాస్ఫూర్తి: విజయదుర్గా మైసమ్మ ఆలయంలో జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సం ద ర్భం గా ప్ర త్యే క పూ జ లు , వ్ర త కా ర్య క్ర మా లు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వా మి వా రి ఆ శీ స్సు లు పొం దా రు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, మోహన్ యాదవ్, భాస్కర్ యాదవ్, సతీష్ రావు, రవి యాదవ్, రమేష్ యాదవ్, తడక జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులను భక్తులు అభినందించారు.

*** ఖైదీల్లో మార్పు రావాలి.జిల్లా జడ్జి**

శిక్ష కాదు, పరివర్తనకు వేదిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సాయం,సత్వర న్యాయం అందించడంలో న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. మురళీ మోహన్ అన్నారు.శనివారం స్థానిక సబ్ జైలును సందర్శించిన ఆయన,విచారణ ఖైదీలతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ప్రస్తావిస్తూ,చట్టం నిర్దేశించిన విధానం లేకుండా ఏ వ్యక్తి ప్రాణాన్ని,వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. జైలులో ఉన్నంత మాత్రాన ప్రాథమిక హక్కులను కోల్పోరని, ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు, స్వచ్ఛమైన వాతావరణం పొందే హక్కు ఉందని తెలిపారు. ఉచిత న్యాయ సాయం అంటే నాణ్యతలో రాజీ పడిన సాయం కాదని,అర్హులైన నిరుపేదలు ఎలాంటి భయం,సందేహం లేకుండా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలని సూచించారు.జైలు జీవితాన్ని కేవలం శిక్షగా భావించకుండా, తమలో మార్పు తెచ్చుకునే అవకాశంగా ఉపయోగించుకోవాలని అన్నారు. గొంగళి పురుగు తనను తాను బంధించుకుని, అనంతరం అందమైన సీతాకోకచిలుకగా బయటకు వచ్చినట్లే, జైలు నుంచి బయటకు వెళ్లే నాటికి గతాన్ని సమీక్షించుకుని, ఆదర్శ పౌరులుగా మారాలని హితవు పలికారు. అనంతరం బ్యారక్ లు,వంట గది,సరుకుల నిల్వ గదిని పరిశీలించి, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజు కృష్ణ, జైలర్ శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ రాంప్రభు తదితరులుపాల్గొన్నారు.

నవాబుపేట అంగన్వాడీలో ఘనంగా పోషణ మాసం అవగాహన



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి : మండలం లోని నవాబుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా మహిళలు, గర్భిణులకు పోషకాహార ప్రాముఖ్యతపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గూళ్ల రజిత రాజు మాట్లాడుతూ మహిళలు, గర్భిణులు ప్రతిరోజూ ఆరోగ్యకరమైన,సరైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సకాలంలో పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, పుట్టబోయే శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు,పిల్లల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్నవివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న సేవల గురించి వివరంగా తెలియజేశారు.ఈ అవగాహన సదస్సులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ఈసిసిఈ డే నిర్వహించడంతో పాటు గర్భిణులకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాసరెడ్డి,అంగన్వాడీ టీచర్లు రేణుక,పద్మ, నిర్మల, గ్రామ మహిళలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

*** ఖైదీల్లో మార్పు రావాలి : జిల్లా జడ్జి**

శిక్ష కాదు, పరివర్తనకు వేదిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సాయం,సత్వర న్యాయం అందించడంలో న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. మురళీ మోహన్ అన్నారు.శనివారం స్థానిక సబ్ జైలును సందర్శించిన ఆయన,విచారణ ఖైదీలతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ప్రస్తావిస్తూ,చట్టం నిర్దేశించిన విధానం లేకుండా ఏ వ్యక్తి ప్రాణాన్ని, వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు.జైలులో ఉన్నంత మాత్రాన ప్రాథమిక హక్కులను కోల్పోరని, ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు, స్వచ్ఛమైన వాతావరణం పొందే హక్కు ఉందని తెలిపారు. ఉచిత న్యాయ సాయం అంటే నాణ్యతలో రాజీ పడిన సాయం కాదని,అర్హులైన నిరుపేదలు ఎలాంటి భయం,సందేహం లేకుండా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలని సూచించారు.జైలు జీవితాన్ని కేవలం శిక్షగా భావించకుండా, తమలో మార్పు తెచ్చుకునే అవకాశంగా ఉపయోగించుకోవాలని అన్నారు. గొంగళి పురుగు తనను తాను బంధించుకుని,అనంతరం అందమైన సీతాకోకచిలుకగా బయటకు వచ్చినట్లే, జైలు నుంచి బయటకు వెళ్లే నాటికి గతాన్ని సమీక్షించుకుని, ఆదర్శ పౌరులుగా మారాలని హితవు పలికారు.అనంతరం బ్యారక్‌లు,వంట గది,సరుకుల నిల్వ గదిని పరిశీలించి, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజు కృష్ణ, జైలర్ శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ రాంప్రభు తదితరులుపాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లిలో ఉపాధ్యాయులకు సన్మానం



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా,ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా గుండ్లపోచంపల్లి డివిజన్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కన్వీనర్ చింతలపూడి రామారావు ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో ఉ పా ధ్యా యు ల ను స న్మా నిం చి , విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఇన్‌చార్జ్ పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రజల మధ్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పునాది స్తంభాలుగా నిలుస్తున్నారని, వారి త్యాగం,అంకితభావం వల్ల భావితరాలు ఉత్తమ పౌరులుగా ఎదుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, డివిజన్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్, పాక్స్ మాజీ చైర్మన్ జైతువాళ్ల కిషన్,ప్రధాన కార్యదర్శి జైతువాళ్ల కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికాడి నవనీత, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ప్రవీణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎస్. నవీన్, అభిలాష్, పాండు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

: సీనియర్ సివిల్ జడ్జి



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి: మండల న్యాయ సేవా అధికార సంస్థ, హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామసుందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నక్కా శ్యామసుందర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతికతను చెడు మార్గాలకు కాకుండా మంచి కోసం, సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, గరిడేపల్లి మండల ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, అడ్వకేట్ చెన్నగాని మహేష్, మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, హుజూర్‌నగర్ కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదానాయక్, లీగల్ సర్వీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నగాని రామయ్య, వార్డు సభ్యులు ములకపల్లి నాగరాజు, కోర్టు సిబ్బంది జంగం నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్యాపేట లో చాకలి ఐలమ్మ విగ్రహం నెలకొల్పాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:తెలంగాణ వీరనారి, ధీర మహిళ చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. డీసీసీ మాజీ కార్యదర్శి, రజక సేవా సమితి అధ్యక్షుడు అక్కేనపల్లి జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి. షఫీ ఉల్లా , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి , ఎలిమినేటి అభినయ్,కక్కిరేణి శ్రీనివాస్,అంజద్ ఆలి, బైరు వెంకన్న, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, త్రివేణి హరి, గుణగంటి సైదులు, కనుకు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. చేయి పెడితే నీరు వచ్చేస్తుంది

మహబూబాబాద్ విద్యార్థి వినూత్న ఆవిష్కరణ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థి దైద హర్షిత్ తన ఆవిష్కరణతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. హాలీవుడ్స్ స్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న హర్షిత్, ఆటోమేటిక్ వాటర్ ట్యాప్‌ను రూపొందించాడు. రెండు చిన్న చెక్కలు, ఒక పెద్ద చెక్క,రెండు షీట్లు,కరెంటు వైర్లు, చిన్న డ్రమ్ము,నీరు పట్టడానికి ఒక స్టీల్ బౌల్ ను ఉపయోగించి దీనిని తయారు చేశానని హర్షిత్ తెలిపాడు. ట్యాప్ కింద చేయి పెట్టగానే నీరు వస్తుందని,చేయి తీయగానే ఆగిపోతుందని వివరించాడు.ఐదవ తరగతి నుంచే తన నైపుణ్యంతో చిన్న, చిన్న పరికరాలు తయారు చేస్తున్నానని హర్షిత్ పేర్కొన్నాడు.

ఇన్ముల్ నర్వలో నిమజ్జనానికి బయలుదేరిన బొజ్జ గణపయ్య



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వలో అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.నిమజ్జన ఊరేగింపులో గ్రామంలోని యువత,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డప్పు చప్పుళ్లు,భక్తి గీతాలు,గణపతి నామస్మరణతో ఇన్ముల్ నర్వలో పండుగ వాతావరణం నెలకొంది.యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు,చిన్నారులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,నాయకులు శ్యామ్ రెడ్డి,ఇంద్రశేన రెడ్డి, కుమార్,గణేష్,మహేశ్వర్ రెడ్డి,శివ చారి,నవాజ్,ఇన్ముల్ నార్వ కేసీఆర్,గ్రామస్థులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : సర్పంచ్

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యలభిస్తుందని గారకుంటతండ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అన్నారు. శనివారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ దుస్తులను గ్రామ పెద్దలతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యను వ్యాపారం గా మార్చి ప్రైవేటు సంస్థలు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యతో సరిపోదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, విఓఏ సుధాకర్, నాగునాయక్, తదితరులు పాల్గొన్నారు

దుర్గా మల్లిశ్వరి, బంగారు మైసమ్మ ఆలయంలో ఒడిబియ్యం కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:త్రిశక్తి వనిత గ్రూప్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో శనివారం నాడు శాంతినగర్ లోని దుర్గా మల్లేశ్వరి దేవి ఆలయంలో దుర్గామాత కి మరియు బంగారు మైసమ్మ తల్లికి ఒడిబియ్యం కార్యక్రమం అద్భుతంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం లో 250 మంది మహిళలతో ఘనంగా అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. దేవాలయానికి కానుకగా రెండు ఐరన్ బీరువాలు 4 1/2 ఫీట్లవి అందజేశారు. ఒక బీరువా పసుమర్తి జ్యోతి కృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా మరియు మరొక బీరువా కొండ్లె శ్రీనివాస్ దీపిక దంపతులు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల గురునాథం గ ట్రస్ట్ సభ్యులు గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడి బియ్యం కార్యక్రమానికి వచ్చిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

*** మేయర్ మూడ్ గణేష్**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోతుల బెడద తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో శనివారం 16వ డివిజన్ పరిధిలోని రామవరం అంబేద్కర్ చమన్ వద్ద కోతులను బంధించేందుకు ప్రత్యేక బోన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోన్ల ఏర్పాటు ప్రక్రియతో పాటు కోతులను బంధించే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.అనంతరం మేయర్ మూడ్ గణేష్‌మాట్లాడుతూ పట్టణంలోని 60 డివిజన్లలో ఎక్కడెక్కడ కోతుల బెడద ఎక్కువగా ఉందో ఆయా ప్రాంతాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు నిపుణులైన బృందాలను రప్పించినట్లు వెల్లడించారు. పలు డివిజన్లలో ఇప్పటికే కోతుల దాడుల్లో స్థానికులు గాయపడిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో పాటు స్థానిక కార్పొరేటర్లు, ప్రజల విజ్ఞప్తుల మేరకు యుద్ధప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, చారి, జవాన్ లక్ష్మణ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

*** ఖాదర్ వలీ**



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:ప్రతి గ్రామాల లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జన్నారం రేంజ్ అధికారి ఖాదర్ వలీ అన్నారు. జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలను పరిశీలించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇళ్లలో మొక్కలు నాటుకొని కాపాడుకోవాలని సూచించారు. అడవుల రక్షణ కోసం ప్రజలు భాగస్వాములు కావాలన్నారు .అదేవిధంగా సెన్సిటివ్ జోన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శశేషారాం , బీట్ అధికారరులు రాజేశ్వర్, రవి, పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి తదితరులు ఉన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి,భైంసా: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, ఈ డి ఎస్సి కార్పొరేషన్ శంకర్, కార్మిక శాఖ అధికారి రాజలింగు, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, రాష్ట్ర మానవ హక్కుల సంఘం వైస్ ప్రెసిడెంట్ అర్చన, కుల సంఘాల నాయకులు సుంకెట పోశెట్టి, గజ్జారాం, గంగాధర్, మస్కాపురం పోశెట్టి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గోమాత మహత్యం పై ఆధ్యాత్మిక ప్రవచనం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట సేవ , ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటవ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు సూర్యాపేట రవి మహల్ నందు ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గోమాత మహత్యంపై ఆధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమం నిర్వహించ బడుతుందని సూర్యాపేట సేవ మరియు ఆధ్యాత్మిక మిత్రమండలి అధ్యక్షులు బొమ్మిడి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమం ఖచ్చితంగా సమయానికి ప్రారంభం అవుతుంది , కాబట్టి పట్టణ ప్రజలు ముందుగానే సభా వేదికకు చేరుకోవాలని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించాలంటే ముందుగానే రావాలని తర్వాత వచ్చి నిర్వాహకులను ఇబ్బంది పెట్టవద్దని వారు తెలిపారు. అత్యద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక ప్రసంగము గోమాత మీద మనము కనివిని ఎరగని రీతిలో లో ఈ ప్రసంగం ఉండబోతుంది కాబట్టి సూర్యాపేటలోని ఆధ్యాత్మికవేత్తలు ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని వారు తెలిపారు. తాము అడగగానే రవి మహల్ ను ఉచితంగా అందిస్తున్న కర్నాటి రవికి , యాడ్ ఏజన్సీ ప్రసన్న కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సేవా మరియు ఆధ్యాత్మిక మిత్రమండలి కార్యదర్శి వీరవల్లి విజయశంకర్, కోశాధికారి నూకల శైలేందర్, సభ్యులు కర్నాటి రవి, వాస చంద్రశేఖర్,, గుండా సృజన్, బొమ్మిడి సంతోష్, ఇమ్మడి సందీప్, బేతు కిషోర్, కడుదుల రోహిత్ తూముల ప్రవీణ్, బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఐడీఓసీలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిర, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

*** ప్రత్యేక గ్రామసభల్లో తీర్మానాలు చేయాలి**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని, ఉపాధిహామీ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. డీఎంఎఫ్‌టీ, సీఎస్‌ఆర్ నిధులను స్థానిక అవసరాలకు వినియోగించాలన్నారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, ఫామ్‌పాండ్లు నిర్మించాలని సూచించారు.కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ..అక్టోబరు 2ననిర్వహించే ప్రత్యేక గ్రామసభల్లో అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామానికి అవసరమైన పనుల జాబితాను ముందుగానే సిద్ధం చేసి, 'వికసిత్ గ్రామ పంచాయతీ' ప్రణాళికలను పక్కాగా రూపొందించాలన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, డీపీఓ శ్రీలత, ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ భారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజా స్ఫూర్తి, భైంసా:పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పెండింగ్ భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే ప్రక్రియ నిర్వహణ అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులన్నీ పరిష్కరించాలన్నారు. అవసరమైన దరఖాస్తులను తమ స్థాయి నుంచి పై స్థాయికి పంపాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,పరిష్కరించాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారం పారదర్శకంగా ఉండాలనివివరించారు. దరఖాస్తుల పరిష్కారంలో అవసరమైతే క్షేత్రస్థాయిలో అటవీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వేలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, అటవీ, రెవెన్యూ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రైవేటీకరణ, నిరుద్యోగంపై వ్యతిరేకంగా పోరాడుదాం

*** భైంసాలో ఘనంగా భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు**



ప్రజా స్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని వశిష్ట జూనియర్ కళాశాలలో శనివారం అమరవీరుడు కామ్రేడ్ భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 24 నుండి 28 వరకు జరపాలని పీడీఎస్ యు పీవోడబ్లూ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రగతిశీల మహిళా సంఘం నిర్మల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పీడీఎస్యు జిల్లా అధ్యక్షులు వి.మహేందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వక్తలు పీ వో డబ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మీ, టీ యు సీ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాజన్న మాట్లాడుతూ.భగత్ సింగ్ కేవలం 23 ఏళ్ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, నేటి యువత ఆయన ఆశయాలను, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు."ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదం కేవలం నినాదం కాదని, అది సమాజంలోని అన్యాయం, అవినీతి, నిరుద్యోగంపై నిరంతరం పోరాడే స్ఫూర్తి అని విద్యార్థులకు వివరించారు. విద్యను మార్కుల కోసం కాకుండా సమాజ మార్పు కోసం అభ్యసించాలని సూచించారు. మరియు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు తమ సమస్యల కోసం పోరాడాలని అన్నారు.విద్యార్థులు చదువులో ముందంజలో ఉంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కిరణ్ కుమార్, టీ యు సీ ఐ జిల్లా నాయకురాలు వి.గోదావరి, అధ్యాపకులు గంగాధర్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవాబుపేటలో జైన మందిరంలో ప్రత్యేక పూజలు

హత్నూర, ప్రజాస్ఫూర్తి: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నవాబుపేట గ్రామంలోని పురాతన జైన మందిరంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవంతుని విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి, పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జైన్ బ్రదర్స్ శివన్న, సత్యనారాయణ, సిద్ధార్థ్, కృష్ణమూర్తి, శ్రీనాథ్, నర్సింహులు, వీరన్న, నేమినాథ్, సత్యనారాయణ, మోహన్, వర్ధమాన్, శశికాంత్, శేఖర్, విశాల్, రోహన్, రాహుల్, సుశీల్, రాగోల్ ఆదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే నవాబుపేట గ్రామ సర్పంచ్ బుచ్చయ్య, ఉపసర్పంచ్ బాబి, సీనియర్ వార్తా విలేఖరి, సీనియర్ నాయకుడు అన్వర్ హుస్సేన్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం


*** భూమి, భుక్తి కోసం వీరోచిత పోరాటం**



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి:భూమి, భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిందని శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసూదన్‌చారి అన్నారు. ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం భూపాలపల్లి బస్టాండ్ ఆవరణలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మధుసూదన్‌చారి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యం స్ఫూర్తిదాయకమన్నారు. తాను సాగుచేసిన పంటను కాపాడుకునేందుకు ఆమె సాగించిన పోరాటం అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపిందని పేర్కొన్నారు. రజాకార్లు, భూస్వాముల దురాగతాలకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ త్యాగాలను భావితరాలు గుర్తుంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో టాలీవుడ్ కథానాయిక హెబ్బా పటేల్ సందడి

*** చెన్నై షాపింగ్ మాల్ ఫెస్టివ్ ఎగ్జిబిషన్ 9వ ఎడిషన్ ప్రారంభం**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి):హైదర్ నగర్ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్ ఫెస్టివ్ ఎగ్జిబిషన్ 9వ ఎడిషన్‌ను టాలీవుడ్ కథానాయిక హెబ్బా పటేల్ శనివారం వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 8 వరకు ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఇక్కడ ప్రదర్శించిన కలెక్షన్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయని, ఒకే చోట కుటుంబసభ్యులందరికీ కావలసిన అన్ని రకాల పండగ దుస్తులు, అత్యుత్తమ ఆఫర్లు మరియు సరసమైన ధరల్లో లభిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే రేపు (సెప్టెంబర్ 27) ఇసిఐఎల్ లో ప్రారంభం కానున్న 10వ ఎగ్జిబిషన్ అక్టోబర్ 19 వరకు కొనసాగుతుందని వెల్లడిస్తూ, ప్రజలందరూ ఈ ప్రదర్శనలను సందర్శించి పండగ షాపింగ్ చేసుకోవాలని కోరారు.

ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ :భూమికోసం, సమానత్వం కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.చాకలి ఐలమ్మ 131 వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జునసాగర్ రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ ,ఐలమ్మ ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ సభ్యులు రాములు, చెన్నయ్య, సత్తయ్య, సునీత, జిల్లా ఎన్జీవో ప్రతినిధులు మురళి, శంకర్ రెడ్డి తదితరులు చాకలి ఐలమ్మవిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కార్యాలయ సిబ్బంది, తదితరులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అక్టోబర్ 2న జనగామలో ఘనంగా శతజయంతి వేడుకలు

*** నల్ల నర్సింహులు శతజయంతి వేడుకలకు బీసీలంతా ఐక్యంగా తరలిరావాలి**

రఘునాథపల్లి, ప్రజాస్ఫూర్తి: అక్టోబర్ 2న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సబ్బండ వర్గాల ఆశాజ్యోతి, పద్మశాలి ముద్దుబిడ్డ నల్ల నర్సింహులు శతజయంతి వేడుకలను పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఐక్యమై విజయవంతం చేయాలని మన ఆలోచన-మన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింహులు పిలుపునిచ్చారు.శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో నల్ల నర్సింహులు శతజయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కటకం నర్సింహులు మాట్లాడుతూ బలహీన, అట్టడుగు, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి కృషి చేసిన మేధావులను స్మరించుకుంటూ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అక్టోబర్ 2న జనగామ కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా సూర్యాపేట రోడ్డులో ఉన్న నల్ల నర్సింహులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బతుకమ్మ కుంటలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, పూస రవి గంగపుత్ర, సింగార రవీందర్, పిట్టల సత్యం, వంగ రవి, రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్, సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి, కరిమికొండ వెంకటేశ్వర్లు, గుండా కృష్ణమూర్తి, చింతకింది బిక్షపతి, గుండ మధుసూదన్, చింతకింది లక్ష్మీనారాయణ, యాదగిరి, కరీంకొండ సిద్ధయ్య, నూనె ముంతల లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కస్పా ఉన్నత పాఠశాల భవంతిని బీసీ బాలుర వసతి గృహంగా వినియోగించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజా స్ఫూర్తి, భైంసా:నిర్మల్ పట్టణంలోని కస్పా ఉన్నత పాఠశాల భవంతిని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంగా వినియోగించేందుకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టర్ కస్పా ఉన్నత పాఠశాల భవంతిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న భవంతిని బీసీ విద్యార్థుల వసతి గృహంగా మార్చి, వీలైనంత త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భవంతిలో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టి, విద్యార్థులకు అనుకూలమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహం అందుబాటులోకి వస్తే బీసీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట డీఈవో భోజన్న, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, దయానంద్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో వీబీజీ రామ్ జీపై అవగాహన

- సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో వీబీజీ రామ్ జీ పథకంపై శనివారం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ గ్రామపంచాయతీ ఎదుట ముగ్గులతో మ్యాప్ గీసి, మ్యాప్ ద్వారా పనులకు సంబంధించిన వివరాలను వివరించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనుల వివరాలను ప్రాధాన్యత క్రమంలో పొందుపరచుకొని, ప్రణాళికాబద్ధంగా పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ పథకంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం, సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల పవన్, ఏపీవో ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, నీలా, సాయి, సులోచన, వరలక్ష్మి, స్వామి, శ్రవణ్, రామకృష్ణ, యాదయ్య, బిక్షం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి పీహెచ్‌సీలో రేపు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు

వైద్యాధికారి సాయికుమార్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల పిహెచ్సిలో సోమవారం ఏర్పాటు చేయనున్న స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి సాయికుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాణాపయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేసే ఉద్దేశంతో, ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఒక మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తదానం అనేది మహాదానం. మీరు ఇచ్చే ప్రతి చుక్క రక్తమూ ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. 18 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని వైద్యాధికారి కోరారు.రక్తదానం పట్ల అపోహలు వీడి, ప్రాణాలను రక్షించే ఈ బృహత్ కార్యక్రమంలో యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌ను ఈ నెల 30లోగా పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌పై సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే,క్రాప్ బుకింగ్ ప్రక్రియపై మండలాల వారీగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా పంటల సాగు విస్తీర్ణం, పంటల సరళి, సాగు చేయని భూములు, పంటలు లేని భూములకు సంబంధించిన వివరాలను కచ్చితంగా గుర్తించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు.డిజిటల్ క్రాప్ సర్వేలో సర్వేయర్ నమోదు చేసిన పంట వివరాలు సంబంధిత రైతుల మొబైల్ ఫోన్‌లకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ ద్వారా పంపబడతాయని అధికారులు తెలిపారు.రైతులు తమకు అందిన పంట నమోదు వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే తక్కువగా నమోదైన నారాయణపురం, యాదగిరిగుట్ట మండలాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంటల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఖచ్చితమైన, పారదర్శకమైన పంట నమోదు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ రెడ్డి, డీడీఏ దేవసింగ్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

*** మహబూబాబాద్ లో మరో మీసేవ కేంద్రం**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ పట్టణంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ,ఆధార్ నమోదు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోతు జ్యోతి రమేష్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలకమని, వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని సూచించారు.ప్రజలు తమ దరఖాస్తులు, ధ్రువపత్రాల సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అజయ్ సారథి,బోళ్ల రాజు, నిమ్మల మాధవి శ్రీను,తహసిల్దార్ రాజేశ్వరరావు, మీసేవ నిర్వాహకులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో ఘనంగా కాంతార వినాయకుడి లడ్డూ వేలం

*** రూ.6.30 లక్షలకు కాంతార వినాయకుడి లడ్డూ సొంతం**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:షాద్‌నగర్ పట్టణంలోని వెంకటేష్ థియేటర్ ఆవరణలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంతార వినాయకుడి మండపంలో 12 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుడి లడ్డూలకు వేలం నిర్వహించగా భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. మొదటి లడ్డూను మధులాపూర్ గ్రామానికి చెందిన మల్కయ్యగారి గోవర్ధన్‌రెడ్డి రూ.6.30 లక్షలకు దక్కించుకున్నారు. రెండో లడ్డూను కృష్ణ స్వీట్ హౌస్ నిర్వాహకులు రూ.3.1000 లక్షల ఒక వెయ్యి రూపాయలకు సొంతం చేసుకున్నారు.లడ్డూ వేలం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు. స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు వేలం ప్రక్రియను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌పీఎస్ఎస్ టీం సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. లడ్డూలను దక్కించుకున్న వారికి నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు.

వెట్టి చాకిరీ విముక్తి కోసం

పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం



మల్కాజ్‌గిరి,ప్రజాస్ఫూర్తి: సఫిల్‌గూడ చౌరస్తాలో తెలంగాణ యువజన రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల పెద్దలు, రజక సంఘం నాయకులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి వీకే మహేష్, రాజ్యలక్ష్మి, ఓం ప్రకాష్, ధనుంజయ్, ప్రభు గుప్తా, శ్రీనివాస్ ముదిరాజు, దేవదాస్, రాకేష్, ఒగ్గు శేఖర్, కరణం గోపి, జీడి నవీన్ గౌడ్, జీడి బాలచందర్ గౌడ్, అపల శీను, శేఖర్ యాదవ్ తదితరులు హాజరై ఐలమ్మకు నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలంగాణ యువజన రజక సంఘం సభ్యులు రాజేష్, నాగరాజు, రమేష్, దశరథ్, రవి, కొండన్న, గిరి, నర్సింగ్, తమ్ముడు నాగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, రజక సంఘం నాయకులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలకు తెలంగాణ యువజన రజక సంఘం తరపున నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కంబాలపల్లి చెరువు వద్ద పర్యాటక దినోత్సవ వేడుకలు

*** టూరిజంతోనే జిల్లా అభివృద్ధి. కలెక్టర్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి పెద్ద చెరువు వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామ ప్రజలు కోలాటం, బతుకమ్మలు, బోనాలతో కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ పురాతన శివాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. చెరువు ప్రాంగణంలో మొక్క నాటారు. విద్యార్థులు వేసిన పెయింటింగ్స్, ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ, జిల్లాలో కురవి, కందికొండ, నరసింహులపేట ఆలయాలు, బయ్యారం చెరువు, భీముని పాదం, గుంజేడు ముసలమ్మ ఆలయం, కంబాలపల్లి చెరువు వంటి అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జిల్లాలో 49 శాతం అడవి ఉందని, ఇక్కడ కల్చర్, టెంపుల్, ఎకో టూరిజం కు ఎంతో అవకాశం ఉందని అన్నారు. పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేయడంలో మీడియా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా ఉంచాలని, బాధ్యతాయుత టూరిజంను పెంపొందించాలని సూచించారు. టూరిజం అభివృద్ధితో నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, కమిషనర్ వినోద్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్, టూరిజం నోడల్ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ పురుషోత్తం, ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ చిర్రా వసంత ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కమటం యాకన్న, కె.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మెడినోవా హాస్పిటల్‌లో ఐదేళ్ల చిన్నారికి అరుదైన యూరాలజీ చికిత్స



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): మెదక్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి మూత్రనాళంలో 10×8 మి.మీ. రాయిని మెడినోవా హాస్పిటల్ వైద్యులు మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో విజయవంతంగా తొలగించారు. నడుము నొప్పి, మూత్ర విసర్జన సమయంలో మంట, వికారం, వాంతులతో చిన్నారి ఆసుపత్రిని సంప్రదించింది. పరీక్షల్లో కుడి డిస్టల్ యూరేటర్‌లో రాయి ఉన్నట్లు గుర్తించారు.కన్సల్టెంట్ యూరాలజిస్టు డా. నితేష్ బత్తాల ఆధ్వర్యంలో యూరెటెరోస్కోపీ, లేజర్ లిథోట్రిప్సీ ద్వారా చికిత్స నిర్వహించారు. చికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం మెరుగుపడటంతో డిశ్చార్జి చేశారు. చిన్న వయస్సులో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డా. నితేష్ బత్తాల సూచించారు.

దండు మల్కాపురంలో ప్రభుత్వ మిగులు భూమిని నిరుపేదలకు పంచాలి

- ఎండి జహంగీర్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 617, 114లలో ఉన్న ప్రభుత్వ మిగులు భూమిని మల్కాపురం గ్రామంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యుడు రాగీరు కిష్టయ్య అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్ హాజరై మాట్లాడారు. మల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని గుర్తించి, భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేక మంది ఉన్నారని, వారికి జీవనాధారం కల్పించేందుకు ప్రభుత్వ మిగులు భూమిని పంపిణీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, భూమి పంపిణీ ప్రక్రియను చేపట్టి అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్, తడక మోహన్, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, అంతటి అశోక్, మీసాల శీను, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ, కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయం

*** సర్పంచ్ జువ్వి నర్సింహ్మ, కౌన్సిలర్ బద్రి గాలయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ, చౌటుప్పల్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్యలు అన్నారు. ధర్మోజిగూడెం, లక్కారం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దివిస్ పరిశ్రమ సహకారంతో రూ.98,726ల విలువైన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా దివిస్ పరిశ్రమ సహకారంతో ఆయా పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి సర్పంచ్ నర్సింహ్మ, కౌన్సిలర్ గాలయ్య చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దివిస్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పకీర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు, వార్డు సభ్యులు శారద, వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు సునీత, చిలకమ్మ, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివిస్ పరిశ్రమ ప్రతినిధులు గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సమ్మె నేపథ్యంలో ఖాతాదారులకు సూచనలు..



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: ఈనెల 28 నుంచి 30 వరకు సమ్మె కారణంగా ఖాతాదారులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి ఆదివారం పనిచేసేలా ఆర్థిక శాఖ , ఆర్బిఐ చర్యలు తీసుకుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు ఒక ప్రకటన లో తెలిపారు .కావున ఖాతాదారులు అందుబాటులో ఉన్న వివిధ రకాల డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. అత్యవసరమైన బ్యాంకింగ్ లావాదేవీలు ఏవైనా ఉంటే ఆదివారం రోజునే పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నాం.ఖాతాదారులు ముందస్తు ప్రణాళికతో తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకోవాలని కోరుచున్నాము.

గణేష్ లడ్డు వేలం పాటలో లడ్డు దక్కించుకున్న దేశపాక కృష్ణస్వామి వసంత కుటుంబ సభ్యులు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మారమ్మవాడలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లడ్డు అన్నదాత పులిహోర ప్రసాదాన్ని అందించిన దాత దేశపాక కృష్ణస్వామి-వసంత వేలంపాటలో గణనాథుని లడ్డు 85 116 రూపాయలకు దక్కించుకున్నారు దేశపాక కృష్ణ స్వామి వసంత దంపతులను యంగ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.దేశపాక కృష్ణస్వామి కుటుంబ సభ్యులకు గణేష్ మహారాజ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉత్సవానికి హాజరైన భక్తులకు కమిటీ సభ్యులు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

టీజీసీఎంఎఫ్‌సీ మేడ్చల్ కోఆర్డినేటర్‌గా ఆరె పవన్ కల్యాణ్



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీసీఎంఎఫ్‌సీ) మేడ్చల్ అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా ఆరె పవన్ కల్యాణ్ నియమితులయ్యారు. జీహెచ్ఎంసీ ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడిగా కార్మికుల సమస్యలు, హక్కులు, వారికి అందాల్సిన సౌకర్యాలపై ఆయన పనిచేసిన నేపథ్యంలో ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.తనపై అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన టీజీసీఎంఎఫ్‌సీ చైర్మన్ దీపక్ జాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.టీజీసీఎంఎఫ్‌సీ క్రైస్తవ మైనారిటీలకు స్వయం ఉపాధి, శిక్షణ, విద్యా తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.

దళారీ వ్యవస్థకు చెక్ రైతు నుంచి నేరుగా వినియోగదారుడికి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు అండగా నిలిచేందుకు మహబూబాబాద్ కూరగాయల మార్కెట్ లో ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమం నిర్వహించారు. రైతులు పండించిన పంటలు దళారుల చేతుల్లోకి వెళ్లకుండా, చిన్న వ్యాపారులు నేరుగా కొనుగోలు చేసి విక్రయించే విధానాన్ని ప్రోత్సహించారు. స్థానిక ఉత్పత్తులను స్థానికంగానే కొనుగోలు చేయడం ద్వారా రైతులకు సరైన మార్కెట్ కల్పించడమే లక్ష్యమని నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, జనరల్ సెక్రటరీ శీను నాయక్,వైస్ ప్రెసిడెంట్లు సుందర్ నాయక్,జ్యోతి నాయక్,సెక్రటరీలు సందీప్ నాయక్, పుష్ప నాయక్, రాంజీ నాయక్, మీడియా ఇన్ చార్జి డీఎస్ వెంకన్న నాయక్,సోషల్ మీడియా ఇన్ చార్జి గణేష్ నాయక్, ట్రెజరర్ కళ్యాణ్ నాయక్,మన్ కీ బాత్ ఇన్ చార్జి సోమరాజు, టూర్ కం రూట్ మేనేజర్ కార్తీక్ నాయక్, మండల అధ్యక్షులు రమేష్ నాయక్, జోహార్ నాయక్,సురేష్ నాయక్, నాని నాయక్, నిమ్మశెట్టి సత్యం, గణేష్ నాయక్, దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో డ్రోన్ సేవలు

*** రంగాపురం రైతులకు ఆధునిక సాంకేతికత అందుబాటులోకి**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామ రైతులకు వ్యవసాయ డ్రోన్ అందుబాటులోకి వచ్చింది.కాలిన్స్ ఏరోస్పేస్ (ఆర్‌టీఎక్స్) స్పాన్సర్‌షిప్‌తో యూత్ ఫర్ సేవా సంస్థ సహకారంతో డ్రోన్‌ను గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా రైతువేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రోన్ సాంకేతికతతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు మందులు పిచికారీ చేయవచ్చని, తద్వారా రైతుల శ్రమ, సమయం ఆదా అవుతుందని కాలిన్స్ ఏరోస్పేస్ వాలంటీర్ పోల్నేని రామారావు, యూత్ ఫర్ సేవా వాలంటీర్ రామకృష్ణ నాయుడు రైతులకు వివరించారు.

పైలెట్లుగా ఇద్దరు యువరైతులు

రంగాపురానికి చెందిన గాలి సుధాకర్, వెల్లండి చంద్రమౌళి వ్యవసాయ డ్రోన్ నిర్వహణపై శిక్షణ పూర్తి చేసి డీజీసీఏ నుంచి డ్రోన్ పైలెట్లుగా ధ్రువీకరణ పొందారు. గ్రామ రైతుల అవసరాలకు అనుగుణంగా డ్రోన్ సేవలు అందించడంతో పాటు, అవసరమైతే పరిసర గ్రామాల రైతులకు కూడా సేవలు అందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంలో సంస్థల సహకారం కీలకమని పేర్కొన్నారు.

గడ్డిపల్లిలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ

*** రైతుల సమస్యలపై అవగాహన**



గడ్డిపల్లి,ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో సెయింట్ థెరిస్సా కళాశాల ఫర్ ఉమెన్, ఏలూరు (అటానమస్) బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల ఆధ్వర్యంలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పటాన్ని రూపొందించి, గ్రామంలోని వ్యవసాయ, సామాజిక సమస్యలను గుర్తించి వాటిపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న కూలీల కొరత, కోతుల బెడద, ఒకే పంట సాగు, వరి పంటలో గాల్ మిడ్జ్, బ్లాస్ట్, బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్ వంటి సమస్యలను గుర్తించారు. అలాగే గ్రామానికి సంబంధించిన కొత్త అంగన్‌వాడీ భవనం, రహదారి సమస్యలు, అధిక పునరుద్ధరణ వ్యయం వంటి ఇతర సమస్యలను కూడా చర్చించారు. గుర్తించిన సమస్యలకు రైతుల సూచనలు, విద్యార్థుల అవగాహనతో సాధ్యమైన పరిష్కార మార్గాలను వివరించారు. కార్యక్రమంలో 15 మంది రైతులు పాల్గొని తమ అనుభవాలను, సమస్యలను విద్యార్థులతో పంచుకున్నారు .ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. నాగమణి అలాగే పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎ. కిరణ్ సి హెచ్.నరేష్ డి.ఆదర్శ్ డాక్టర్ పి.అక్షిత్ పాల్గొని రైతులకు,విద్యార్థులకు పలు సూచనలు మరియు సలహాలు అందించారు. గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం ద్వారా ఈ పీఆర్ఏ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

జనగామ కాంగ్రెస్‌కు కొత్త ఊపు.. 'సారథి'తో కార్యకర్తలకు అనుసంధానం

*** డీసీసీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని మంత్రి పొంగులేటికి వినతి.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్, వైటీడీఏ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మంత్రి పొంగులేటి,డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ,పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటాన్ని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీ నివాస్,ఎర్రమల సుధాకర్,వేముళ్ల సత్య నారాయణ రెడ్డి, కంచ రాములు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేష్, డీసీసీ జనరల్ సెక్రటరీ జిల్లెల్ల సిద్ధారెడ్డి, డీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ పవార్ సోషల్ మీడియా కో-కన్వీనర్ నరేందర్ పవార్‌తో పాటు పలువురు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షాద్ నగర్ పట్టణంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళి



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: తెలంగాణ సెంటిమెంటు, అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని అడ్డగోలుగా సంపాదించిన ఆస్తులను తెలంగాణ ఉద్యమకారులకు పంచి పెడితే సూర్యచంద్రులు ఉన్నంతకాలం కెసిఆర్ పేరు నిలిచి ఉంటుందని, తాను కూడా కెసిఆర్ ను కీర్తిస్తానని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో రజక సంఘం, జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నివాళి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో తెలంగాణ సెంటిమెంటును అడ్డం పెట్టుకుని పాలన పేరిట ఆర్థిక విధ్వంసం జరిగిందని శంకర్ అన్నారు. గడిచిన బిఆర్ఎస్ పాలనలో అక్రమంగా ప్రజల సొత్తును కూడా పెట్టారని ఆరోపించారు. కెసిఆర్ ఆస్తులు అంతస్తులు అక్రమాలు దౌర్జన్యాలు పెచ్చు మీరి పోయాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నందిగామ రామచందర్, పెంటయ్య, శేఖర్, లింగారెడ్డిగూడెం అశోక్, అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, మాజీ జెడ్పిటిసి పంది వెంకట్రాంరెడ్డి, స్థానిక జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్. కరుణాకర్, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, జాంగారి రవి, డంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అరుదైన పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్

*** మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రపంచంలో అత్యంత అరుదైన పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోనీ మార్కెట్ యార్డ్ లో నూతనంగా నిర్మించిన కేంద్రీకృత కిచెన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి ప్రారంభించారు.కేంద్రీకృత కిచెన్ యంత్రాలకు పరిశీలించి వాటి సామర్థ్యం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షనల్ లో ప్రభుత్వ విద్యార్థులకు అల్పాహారం వడ్డించి , విద్యార్థులతో పాటు కలిసి అల్పాహారాన్ని తిన్నారు. అల్పాహారం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలు చేస్తున్నామన్నారు. నాణ్యమైన, పౌష్టికరమైన అల్పాహారం అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.హరికృష్ణ మూమెంట్ టీంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుకోవాలన్నారు. పాఠశాలలకు మార్నింగ్ 8:30 కి టిఫిన్ వస్తుందనీ,రాష్ట్ర వ్యాప్తంగా 36 కిచన్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఇప్పటికే 10 వేల టీచర్స్ భర్తీ చేశాం అని,మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ను 2,500 మంది విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభిస్తామన్నారు. మెదక్ కు100 కోట్ల తో పబ్లిక్స్ స్కూల్ కూడా వచ్చిందని, తెలంగాణలో 12 తరగతి విద్యార్థుల వరకు అల్పాహార పథకాన్ని అందిస్తామన్నారు. అల్పాహార పథకం రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థుల కు ఇస్తున్నాం అని, టెక్నాలజీ కోసం నూతనంగా ఏటిసి సెంటర్ ప్రారంభించామని, అందులో శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా నాణ్యమైన , పౌష్టికాహారం అందించి,విద్య వైద్యం పై దృష్టి సారిస్తున్నామన్నారు.మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభించి మెదక్ విద్యార్థుల యొక్క భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధ్యక్షులు హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు,అక్షయ పాత్ర ఫౌండేషన్ (టిజి & ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు హిస్ గ్రేస్ శ్రీ సత్య గౌర చంద్ర దాస (ఎం. టెక్., ఐఐటి మద్రాస్), మాట్లాడుతూ... జిల్లాలో 30 వేల మంది విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కేంద్రీకృత కిచెన్ ను మొదట కొడంగల్ లో ప్రారంభించామన్నారు. కొడంగల్ లో ఆదర్శంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా కొడంగల్ పరిసర పాఠశాలలో 20% విద్యార్థులు అదనంగా పాఠశాలలో చేరుతున్నారన్నారు. కిచెన్ షెడ్ ను 40 రోజుల్లో పూర్తి చేశామన్నారు. జిల్లా ప్రజలందరూ సహకారంతో ముందుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, శ్రీ కౌంతేయదాస ప్రభుజి, పిఆర్ ఇన్చార్జి రవిలోచన దాస ప్రభువుజి ,మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గోలేటిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: 'దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో తెలంగాణ రైతాంగ పోరాటాన్ని నడిపిన ధీరవనిత వీరనారి చాకలి ఐలమ్మ అని బెల్లంపల్లి ఏరియా ఎస్ఓటూ జీఎం కన్నం రాజమల్లు కొనియాడారు. శనివారం గోలేటిలోని జీఎం కార్యాలయ ఆవరణలో అధికార ప్రతినిధి విభాగం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్నం రాజమల్లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, అధికారుల సంఘం ఏరియా కార్యదర్శి వీరన్న, డీజీఎం (పర్సనల్) దేవరకొండ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, వివిధ విభాగాల అధిపతులు, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెట్టిచాకిరికి ఈ వ్యతిరేకంగా భూమి బుక్తి విముక్తి కోసం పోరాడిన గొప్ప నాయకురాలు చాకలి ఐలమ్మ అని వారన్నారు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ గారిసే రవి వలిగొండ ఉప సర్పంచ్ మల్గా మాధవి వెంకటేష్ నాయకులు వెలిమినేటిసత్యనారాయణ నాయకులు మైసోల్ల లక్ష్మీనరసు యాదగిరి మచ్చ గిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

*** ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:శనివారం జిల్లా బి. సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజిరెడ్డి,జిల్లా బి.సి అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మేడ్చల్‌లోని గ్రంథాలయం వద్ద ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ రజక సంఘం అధ్యక్షుడు పంచగారి శ్రీనివాస్, విష్ణుచారి, సంజీవరావు, యాదగిరి, రాందాస్, సూర్యం, మల్లేష్, మోనార్క్, శైలేందర్, నర్సింగ్, ప్రవీణ్, భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎన్ఎం స్కూల్ లో ఘనంగా గురు వందన, ఛాత్ర అభినందన్ కార్యక్రమం

కూకట్ పల్లి ,ప్రజాస్ఫూర్తి:కూకట్పల్లిలోని పి ఎన్ ఎం స్కూల్ ఆవరణంలో భారత్ వికాస్ పరిషత్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూకట్పల్లి శాఖ, ట్రస్మా కూకట్ పల్లి, బాలా నగర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం గురు వందన, ఛాత్ర అభినందన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి అధ్యక్షుడు సి.హెచ్. హనుమంతరావు, శాఖ అధ్యక్షులు సీహెచ్. అనిల్ కుమార్, సభ్యులు జలవేందర్ రావు, పంచశీల శ్రీనివాస్, సృజన ప్రభ, తెలంగాణ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి., వి. రామకృష్ణ రావు, జె. కమలాకర్ రావు, రఘుబాబు, సుబ్రమణ్యం, సుశీల్ కుమార్, సుకృత్ కుమార్ కాశి రెడ్డి, సత్యనారాయణలు పాల్గొని 104 పాఠశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులకు, ఉత్తమ విద్యార్థులను సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





స్టూడెంట్ లీడర్‌గా కయదు లోహర్

వరుసగా స్టార్ హీరోలతో సినిమా చేస్తోన్న కయదు లోహర్ తాజాగా తమిళంలో మరో బంపరాఫర్ అందుకుంది. శివకార్తికేయన్‌తో ఫస్ట్ టైమ్ రొమాన్స్ చేయబోతుంది. డెరెక్టర్ రామ్‌కుమార్ బాలకృష్ణన్ రెండో సినిమా శనివారం చెన్నైలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సినిమాలో శివకార్తికేయన్‌కు జోడీగా కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఓపెనింగ్ ఈవెంట్‌కు హీరోతో పాటు కయదు కూడా అటెండ్ అయ్యింది. స్టూడెంట్ పాలిటిక్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కుతోన్నట్లు సమాచారం. ఇందులో శివకార్తికేయన్‌తో పాటు కయదు స్టూడెంట్ లీడర్స్‌గా కనిపిస్తారని అంటున్నారు. కయదు పాత్రలో వచ్చే ట్విస్ట్‌లు అదిరిపోతాయని చెబుతున్నారు. అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుకాబోతుంది. ఇటీవలే ప్యారడైజ్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది కయదు లోహర్.





ముహూర్తం దసరాకేనా?

రంగస్థలం తర్వాత రామ్‌చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో మరో మూవీ రాబోతుంది. దసరా సందర్భంగా అక్టోబర్ 20న ఈ సినిమా పూజా కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు సమాచారం. డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చీఫ్ గెస్ట్‌గా హాజరుకానున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ మూవీని రూపొందిస్తోన్నట్లు సమాచారం. ఇందులో అంతర్లీనంగా తండ్రీకొడుకుల ఎమోషన్ ఉంటుందని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోండగా హీరోయిన్లుగా సారా అర్జున్, రుక్మిణి వసంత్ నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

రాజమౌళి కొడుకు మూవీకి గెస్ట్‌గా



డ్రాగన్ షూటింగ్‌లో గాయపడ్డ ఎన్టీఆర్ మూడు నెలల గ్యాప్ తర్వాత ఫస్ట్ టైమ్ మీడియా ముందుకు రాబోతున్నారు. దిగ్గజ దర్శకుడు రాజమౌళి తనయుడు కార్తికేయ నిర్మించిన డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా హాజరుకానున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈనెల 29న హైదరాబాద్‌లో జరుగబోతుంది. ఈ వేడుకకు ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా అటెండ్ కాబోతున్నారు. ఈ విషయాన్ని నిర్మాత కార్తికేయ ఓ వీడియో ద్వారా అఫీషియల్‌గా ప్రకటించారు. మలయాళ అగ్ర నటుడు ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన ఫాంటసీ యాక్షన్ మూవీ అక్టోబర్ 2న థియేటర్లలోకి వస్తోంది.

రన్యారావు స్మగ్లింగ్ కేసు ఆధారంగా మూవీ

కన్నడ హీరోయిన్ రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసు ఆధారంగా తెలుగు, తమిళ భాషల్లో ఓ బైలింగ్వల్ మూవీ రాబోతుంది. సిటీ ఆఫ్ గోల్డ్ పేరుతో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కూతురు శివాత్మిక హీరోయిన్‌గా నటిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ అమలా షాజీ మరో హీరోయిన్‌గా కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ సినిమాలో ఆమె పాత్ర రన్యారావును పోలి ఉంటుందని అంటున్నారు. విక్రమ్ ప్రభు హీరోగా నటిస్తుండగా సిద్ధార్థ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 24న ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో రిలీజ్ కాబోతుంది.



ఓటీటీలోకి లవ్ వెబ్‌సిరీస్

రజనీకాంత్ కూతురు సౌందర్య తొమ్మిదేళ్ల తర్వాత కోలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తోంది. లవ్ పేరుతో తమిళంలో రొమాంటిక్ వెబ్‌సిరీస్‌ను నిర్మించింది. డేటింగ్ యాప్ కల్చర్‌పై తెరకెక్కిన ఈ సిరీస్ అక్టోబర్ 2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. లవ్ పేరుతో రూపొందిన ఈ వెబ్‌సి రీస్‌లో అర్జున్ దాస్, ఐశ్వర్యలక్ష్మి లీడ్ రోల్స్‌లో నటించారు. బాలాజీ మోహన్ దర్శకత్వం వహించారు.

తెలుగు వెర్షన్‌లోనూ డోరతీ



కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించిన వివాదాస్పద కోలీవుడ్ మూవీ డోరతి తెలుగులోకి వస్తోంది. అక్టోబర్ 2న తెలుగు వెర్షన్ థియేటర్లలో రిలీజ్ కాబోతుంది. ఈ విషయాన్ని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. డోరతీ అనే పేరుతోనే ఈ మూవీ విడుదల అవుతోంది. ఈ శుక్రవారం రిలీజైన ఈ సినిమాను బ్యాన్ చేయాలంటూ నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. స్వలింగ సంపర్కం కాన్సెప్ట్‌తో తెరకెక్కిన డోరతీని మలేషియా, ఖతర్‌తో పాటు మరికొన్ని దేశాలు బ్యాన్ చేశాయి. ఈ సినిమా కథ, ఇందులోని సీన్లపై అభ్యంతరాలు వ్యక్తమవుతోన్నాయి. ఇద్దరు మగాళ్లు ప్రేమలో పడటం, వారి మధ్య ఇంటిమేట్ సీన్లు పెట్టడంపై డైరెక్టర్ కారిక్ సుబ్బరాజును నెటిజన్లు ట్రోల్ చేస్తోన్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.